# నీటి ఎద్దడి నివారణకు జీవీఎంసీ ప్రత్యేక కార్యాచరణ



- 102 ట్యాంకర్లతో రోజుకు 400 ట్రిప్పులు..
- ఆరిలోవ, భీమిలికి అత్యంత ప్రాధాన్యత
- డయల్-ఏ-ట్యాంకర్‌కు 977 అభ్యర్థనలు... 619 డెలివరీలు పూర్తి

విశాఖపట్నం, ఆగస్టు 8 (ఆంధ్రప్రభ): నగర ప్రజలకు తాగునీటి విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ ఇబ్బంందు లు కలగకుండా జీవీఎంసీ ప్రత్యేక కార్యాచరణ చేపట్టిందని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ తెలిపారు. నీ టి ఎద్దడి ఉన్న ప్రాంతాలకు 102 ట్యాంకర్ల ద్వారా రోజుకు సుమారు 400 ట్రిప్పులు నిర్వహిస్తూ యుద్ధ ప్రాతిపదికన నీటి సరఫరా చేస్తున్నట్లు శనివారం ఒక ప్రకటనలో వెల్లడించారు. ఆరిలోవ, భీమిలి ప్రాంతాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు పేర్కొన్నారు.

**ప్రధాన జలవనరులపై నిరంతర పర్యవేక్షణ**

నగరానికి నీటిని అందిస్తున్న ప్రధాన జలవనరుల పరిస్థితి సంతృప్తికరంగా ఉందని, జీవీఎంసీ వాటిని నిరంతరం పర్యవేక్షిస్తోందని కమిషనర్ తెలిపారు. ముడసర్లోవ రిజర్వాయర్లో ప్రస్తుతం నీటిమట్టం 154.11 అడుగులుగా నమోదైందని, అక్కడి నుంచి రోజుకు 0.50 ఎంజీడీ (2.27 ఎంఎల్డీ) నీటిని సరఫరా చేస్తున్నట్లు పేర్కొన్నారు. ముడసర్లోవ పరిసర ప్రాంతాల్లో నీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని ముఖ్యంగా ఆరిలోవ లోని 11, 12, 13 వార్డులకు అందుబాటులో ఉన్న అన్ని ఫిల్లింగ్ పాయింట్ల నుంచి ట్యాంకర్లను తరలించి నీటిని సరఫరా చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. భీమిలి ప్రాంతంలోనూ నీటి అవసరాలకు ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టం చేశారు.

**977 అభ్యర్థనలు.. 619 డెలివరీలు పూర్తి**

డయల్-ఏ-ట్యాంకర్ సేవకు ఆగస్టు 8 సాయంత్రం 6.14 గంటల వరకు 977 అభ్యర్థనలు అందాయని కమిషనర్ తెలిపారు. వీటిలో 619 ట్యాంకర్ల డెలివరీలు పూర్తయ్యాయని, 50 అభ్యర్థనలు స్పందన లేకపోవడం లేదా రద్దు కారణంగా నిలిచిపోయాయని చెప్పారు. మరో 308 అభ్యర్థనలు పెండింగ్లో ఉన్నాయని పేర్కొన్నారు. పెండింగ్లో ఉన్న అభ్యర్థనలకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ వీలైనంత త్వరగా నీటిని సరఫరా చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.

**ఆన్‌లైన్ ట్యాంకర్ బుకింగ్**

ప్రజలు ఇంటి నుంచే జీవీఎంసీ అధికారిక వెబ్సైట్ ద్వారా ట్యాంకర్లను బుక్ చేసుకోవచ్చని కమిషనర్ తెలిపారు. జీవీఎంసీ వెబ్‌సైట్‌లో ఈ బుకింగ్-వాటర్ ట్యాంకర్ బుకింగ్‌ను ఎంచుకుని అవసరమైన నీటి పరిమాణం, ప్రాంతం, ఇతర వివరాలను నమోదు చేయాలని సూచించారు. అభ్యర్థన నమోదు అనంత రం అక్నాలెడ్జ్మెంట్ జనరేట్ అవుతుందని, అనంతరం మై బుకింగ్‌లో సంబంధిత బుకింగ్‌ను ఎంపిక చేసుకుని మేక్‌మై పేమెంట్ ద్వారా ఆన్‌లైన్ చెల్లింపు చేయవచ్చని తెలిపారు. ట్యాంకర్లను ఫస్ట్-ఇన్-ఫస్ట్-అవుట్ విధానం లో, ట్యాంకర్ల లభ్యత, నిర్వహణ అవసరాలకు అనుగుణంగా కేటాయిస్తామని వెల్లడించారు.

**ట్యాంకర్లకు నిర్ణయించిన ఛార్జీలు**

ప్రజలకు పూర్తి పారదర్శకత కల్పించేలా నీటి పరిమాణాన్ని బట్టి ఛార్జీలను నిర్ణయించినట్లు కమిషనర్ తెలిపారు. 1 కేఎల్: నీటి ఛార్జీ రూ.40 డ్రైవర్ ఛార్జీ రూ.350 రూ.390, 2 కేఎల్: నీటి ఛార్జీ రూ.80 డ్రైవర్ ఛార్జీ రూ.470 రూ.550, 5 కేఎల్: నీటి ఛార్జీ రూ.200 డ్రైవర్ ఛార్జీ రూ.700 రూ.900, 6 కేఎల్: నీటి ఛార్జీ రూ.240 డ్రైవర్ ఛార్జీ రూ.860 రూ.1,100, 10 కేఎల్: నీటి ఛార్జీ రూ.400 డ్రైవర్ ఛార్జీ రూ.1,420 రూ.1,820. నీటి ఛార్జీని కేఎల్కు రూ.40 చొప్పున బుకింగ్ సమయంలో ఆన్లైన్లో ముందస్తుగా చెల్లించాలని తెలిపారు. మిగిలిన ట్యాంకర్ ఛార్జీని అక్నాలెడ్జ్మెంట్, పేమెంట్ రసీదులో సూచించిన మేరకు నీటి డెలివరీ సమయంలో ట్యాంకర్ డ్రైవర్కు చెల్లించాలని సూచిం చారు. ప్రజలు తమ సంప్ లేదా వాటర్ ట్యాంక్ నిల్వ సామర్థ్యానికి అనుగుణంగానే ట్యాంకర్ను బుక్ చేసు కోవాలని, ట్యాంకర్ వచ్చే సమయానికి నీటిని నిల్వ చేసుకునే సంప్ లేదా ట్యాంక్ను సిద్ధంగా ఉంచుకోవాలని కమిషనర్ కోరారు.

**టోల్‌ఫ్రీ, వాట్సాప్ నంబర్ల ద్వారా సమాచారం.**

నీటి అవసరాలు, ట్యాంకర్ సేవలకు సంబంధించి ప్రజలు జీవీఎంసీని కింది నంబర్లలో సంప్రదించ వచ్చని తెలిపారు.టోల్ ఫ్రీ నెంబర్: 1800 4250 0009, సివోసి సెల్ వాట్సాప్ నెంబర్: 9014218870, వాట్సాప్ నెంబర్ 8187897569, ఫోన్ నెంబర్ 7386001360

**క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ**

నీటి ఎద్దడి నివారణకు చేపట్టిన ప్రత్యేక కార్యాచరణను కమిషనర్ నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. అదనపు కమిషనర్ ఎస్.ఎస్. వర్మ, ప్రధాన ఇంజనీర్ పి.వి.వి. సత్యనారాయణరాజు, నీటి సరఫరా పర్యవేక్షక ఇంజనీర్ పలమరాజు, సంబంధిత ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు క్షేత్రస్థాయిలో నీటి సరఫరాను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.ప్రజలు నీటి విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అవసరమైన ప్రాంతాలకు ప్రత్యామ్నాయ ఏర్పాట్ల ద్వారా నీటిని అందించేందుకు జీవీఎంసీ అన్ని చర్యలు చేపడుతోందని కేతన్ గార్గ్ తెలిపారు. ప్రస్తుత పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రజలు నీటిని పొదుపుగా వినియోగించాలని, వృథాను నివారిస్తూ జీవీఎంసీకి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## విలువలు, దేశసేవే విద్యకు మార్గదర్శకాలు కావాలి : వెంకయ్యానాయుడు




విశాఖపట్నం, ఆగస్టు 8 (ఆంధ్రప్రభ) : విద్యను ఒక లక్ష్యంగా, విలువలతో కూడిన సేవా మార్గంగా చూడాలని మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యానాయుడు పిలుపు నిచ్చారు. విద్యార్థులు తమ విద్యా పరిజ్ఞానానికి సంస్కా రం, విలువలు, నైతిక త, క్రమశిక్షణ, తమ సంస్కృతిపై గౌరవాన్ని జోడించుకోవాలని సూచించా రు. విదేశాలకు వెళ్లి విద్యను అభ్యసించి, సంపాదించవచ్చని.. అయితే మాతృ భూమికి తిరిగి వచ్చి దేశసేవ చేయాల న్నారు. ఆత్మవిశ్వాసం, సంకల్పం, కష్టపడి పనిచేసే తత్వంతో ఎలాంటి సవాళ్లనైనా అధిగమించి సమాజానికి, దేశానికి అర్థవంతమైన సేవ చేయగలరని పేర్కొన్నారు.

## అమేజాన్ ఇండియా గ్రేట్ ఫ్రీడమ్ సేల్

విశాఖపట్నం, ఆగస్టు 8 (ఆంధ్రప్రభ) : అమేజాన్ గ్రేట్ ఫ్రీడమ్ సేల్ 2026 సమయంలో సాటిలేని ఆదాలతో ఎంచుకోవడానికి అమేజాన్ బజార్ ఫ్యాషన్, హోమ్, కిచెన్, బ్యూటీ, ఎలక్ట్రానిక్స్ శ్రేణుల్లో భారతదేశంలో తయారైన, అత్యంత అందుబాటులో ఉండే ధరలు, ఆధునిక ఉత్పత్తుల యొక్క విస్తృత శ్రేణి ఎంపికను ఒక చోట చేర్చింది. బడ్జెట్ ను పెంచకుండానే వార్డ్ రోబ్, హోమ్ డెకార్‌కు పునరుత్తేజం కలిగించడానికి ఇంతకుముందు కంటే సులభం చేసింది. బ్యూటీ, ఫ్యాషన్, హోమ్,ఎలక్ట్రానిక్స్‌లో 80 శాతం వరకు తగ్గింపుతో రూ. 300 వరకు క్యాష్ బ్యాక్ తో కస్టమర్లు తెలివిగా కొనుగోళ్లు చేస్తూనే గొప్ప విలువను ఆనందించవచ్చు. వివిధ రకాల వస్త్రా లు అందుబాటులో రాయితీ ధరలతో ఉన్నాయి.

## అమేజాన్ లో కొత్త ఆవిష్కరణలు

విశాఖపట్నం,ఆగస్టు 8 (ఆంధ్రప్రభ): అమేజాన్ గ్రేట్ ఫ్రీడమ్ సేల్ తో అమెజాన్ డాట్ ఇన్ కస్టమర్లకు ఉత్తేజభరితమైన డీల్స్, కొత్త ఆవిష్కరణలు, అతుల్యమైన ఆదాలను తీసుకురావడానికి సిద్ధంగా ఉంది. కస్టమర్లు దుస్తులు, ఫుట్ వేర్, వాచీలు, లాంగ్జీ, జ్యువలరీ, బ్యూటీ, గ్రూమింగ్ లలో తాజా పోకడగలను కనుగొంటూనే ఫ్యాషన్, బ్యూటీలలో 80 శాతం వరకు తగ్గింపును ఆనందించవచ్చు. సేల్ లో ప్యూమా, నైకీ, జౌక్, ఫాసిల్, జీవా సెటాఫిల్, పిల్ గ్రిమ్, సఫారి, డైసన్, ఇంకా ఎన్నో బ్రాండ్స్ సహా 1,500 ఫ్యాషన్ , బ్యూటీ బ్రాండ్స్ ప్రదర్శించబడుతూ మీ వార్డ్ రోబ్ కు ఇంతకు ముందుకంటే సులభంగా తాజా రూపం ఇవ్వడం, మీ బ్యూటీ దినచర్యను మెరుగుపరచడానికి,మీ ప్రయాణ అవసరాలను అప్ గ్రేడ్ చేయడాన్ని సులభం చేసింది. ప్రైమ్ సభ్యులు 15 శాతం ఆదాలు ఆనందించవచ్చు .

## అక్రమ నిర్మాణాలకు జీవీఎంసీ అధికారుల అండ?

### పోలీస్ స్టేషన్ వెనుకే నిబంధనలకు నీళ్ళు

### అదనపు అంతస్తుల నిర్మాణంతో జీవీఎంసీ ఖజానాకు గండి



మధురవాడ,ఆగస్టు 8(ఆంధ్రప్రభ): జీవీఎంసీ మధుర వాడ జోన్ పరిధిలో పట్టణ ప్రణాళికా విభాగం అవినీతికి నిలయంగా మారింది. నిబంధనలను కాపాడాల్సిన అధికారులే అక్రమ నిర్మాణదారులతో చేతులు కలిపి సర్కారీ ఖజానాకు కోట్లలో గండి కొడుతున్నారు. మధురవాడ 6వ వార్డు పరి ధిలోని పోలీస్ స్టేషన్ వెనుక భాగంలో అనుమతులు లేకుం డా అదనపు అంతస్తుల నిర్మాణం జోరుగా సాగుతోంది. గతంలో ఈ అక్రమ స్లాబ్‌కు అధికారులు రంధ్రాలు వేసి వెనుతిరిగినా, పట్టువదలని బిల్డర్ తిరిగి ఆ స్లాబ్‌ను పూడ్చి నిర్మాణాన్ని వేగవంతం చేశారు.దీని వెనుక స్థానిక వార్డు ప్లానింగ్ సెక్రటరీ, టీపీబీఓల లాలూచీ ఉందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

**లక్షల్లో చేతులు మారుతున్న సొమ్ములు**

జీవీఎంసీ కమిషనర్ కఠిన చర్యలు హెచ్చరిస్తున్నా, ముగ్గురు ప్లానింగ్ కార్యదర్శులను సస్పెండ్ చేసినా క్రింది స్థాయి సిబ్బంది తీరు మారడం లేదు.ఇటీవలే ఓ సచివాలయం సెక్రటరీ రూ.80 వేల లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కినా అధి కారులలో భయం కాన రావడం లే దు. అదనపు అం తస్తు నిర్మా ణానికి టీడీఆర్ రూపం లో జీవీఎంసీకి రావాల్సిన లక్షల రూపా యల రాబ డిని బిల్డర్లు, అధి కారులు పంచు కుంటూ అక్రమాలకు పాల్పడుతున్నారు. ఎవరైనా దీనిపై ప్రశ్నించిన ప్లానింగ్ సెక్రటరీలు పొంతన లేని సమాధానాలు చెబుతూ దాటవేస్తు న్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కళ్ల ముందే అక్రమ నిర్మాణాలు సాగుతున్నా జోన్-2 ప్లానింగ్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిం చడం వెనుక భారీగా ముడుపులు అందినట్లు అనుమా నాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, అనుమతులు లేని ఈనిర్మా ణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక నివాసితులు డిమాండ్ చేస్తున్నారు.

## పండ్లమొక్కలు పంపిణీకి సిద్ధం

భీమునిపట్నం, ఆగస్టు 8 (ఆంధ్రప్రభ): భీమిలి సెంటీనియల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పండ్ల మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించనున్నట్లు లయన్ కోట మల్లికార్జునరావు ఒక ప్రకటనలో తెలిపారు. డైరెక్ట్ రోడ్డులోని సీ.ఓ.టీ.ఆర్ గోశాల వద్ద ఆదివారం ఉదయం 11 గంటల నుంచి మొక్కలను ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు.

ఒక్కో ఇంటికి గరిష్ఠంగా ఐదు మొక్కల వరకు అందజేయనున్నట్లు తెలిపారు. కడియం నర్సరీలో ఏడాది పాటు పెంచిన సుమారు రూ.500 విలువైన పండ్ల మొక్కలను ఉచితంగా అందిస్తున్నామని చెప్పారు.

మామిడి, నేరేడు, జామ తదితర రకాల పండ్ల మొక్కలను పంపిణీకి సిద్ధం చేసినట్లు వెల్లడించారు. లయన్స్ క్లబ్ సభ్యులు, సాగర్ అసోసియేషన్ ఆఫ్ వాకర్స్, ఆర్యవైశ్య సంఘం సభ్యులు ప్రజలకు అవగాహన కల్పించి, పెద్ద సంఖ్యలో కార్యక్రమానికి హాజరయ్యేలా చైతన్యపరచాలని లయన్ కోట మల్లికార్జునరావు కోరారు.


**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

శొంట్యాం బ్రాంచ్ (17310), డి.నెం.2-160/1 & 2, మెయిన్ రోడ్డు, శొంట్యాం గ్రామం, ఆనందపురం మండలం, విశాఖపట్నం-531173. Email : sbi.17310@sbi.co.in

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ ఏడిద సీతారామయ్య (అధీకృత అధికారి), మొబైల్ నెం.98664 87252, ఆస్తి తనిఖీ కొరకు : 8019416342 & 8500373077

**ఇ-వేలం అమ్మకం ప్రకటన**

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6)కు నిబంధనలతో చదువబడు (సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్తుల అమ్మకము)

SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా దిగువ సంతకందారు భౌతిక స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖాపెట్టిన ఆస్తి/ఆస్తుల ఈ-వేలం (SARFAESI చట్టం 2002 క్రింద) "ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే" మరియు " అక్కడ ఏమున్నదో అదే" పద్ధతి పై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.

ఋణగ్రహీత: శ్రీ కోయిలాడ సురేష్, తండ్రి : సాంబమూర్తి, డి.నెం.6-91/16, పోర్టు కాలనీ, వెంకటేశ్వర గుడి దగ్గర, లక్ష్మీపురం, విశాఖపట్నం జిల్లా - 530047. డిమాండ్ నోటీసు తేది: 19-12-2025

డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం : తేది.19-12-2025 నాటికి రూ.28,00,508/- + తేది.20.12.2025 నుండి భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి.

ప్రస్తుత బకాయి మొత్తం: తేది.28-07-2026 నాటికి రూ.29,48,722/- + తేది.29.07.2026 నుండి భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి.

షెడ్యూల్ ఆస్తి వివరములు: ఆస్తి ఐడి : SBIN000KR: విశాఖపట్నం జిల్లా, పెందుర్తి ఎస్ఆర్‌బి పరిధి, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, లక్ష్మీపురం గ్రామ సర్వే నెం.75/1 పార్ట్ లోని 103.33 చ॥గ॥ల మొత్తం విస్తీర్ణంలో 34.44 చ॥గ॥లు లేదా 28.796 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా స్థల విస్తీర్ణంతో, మొత్తం మొదటి అంతస్తు నందు 850 చ॥అ॥లు (కామన్ ఏరియాలతో సహా) విస్తీర్ణంతో గల ఆర్‌సిసి స్లాబ్ ఇంటి యావత్తు ఆస్తి రిజిస్టర్డు సేల్ డీడ్ నెం.185/2019, తేది.18.01.2019 ప్రకారం శ్రీ కోయిలాడ సురేష్ గారి పేరున కలదు. హద్దులు: తూర్పు: ఇతరులకు చెందిన స్థలం, దక్షిణం : పులమరశెట్టి చిన అప్పారావు గారి స్థలం, పడమర : రోడ్డు, ఉత్తరం : 30' అ॥ల రోడ్డు. కొలతలు: తూర్పు : 31'.0" అ॥లు లేదా 9.44 మీ॥లు, దక్షిణం : 30'.0" అ॥లు లేదా 9.14 మీ॥లు, పడమర : 31'.0" అ॥లు లేదా 9.44 మీ॥లు, ఉత్తరం : 30'.0" అ॥లు లేదా 9.14 మీ॥లు. 850 చ॥అ॥లు (కామన్ ఏరియాలతో సహా) విస్తీర్ణంతో గల పూర్తి మొదటి అంతస్తునకు హద్దులు: తూర్పు: ఓపెన్ టు స్కై, దక్షిణం : ఓపెన్ టు స్కై, పడమర : ఓపెన్ టు స్కై, ఉత్తరం : ఉమ్మడి మెట్లు & వరండా.

రిజర్వు ధర : రూ.23,71,000/- ధరావత్తు : రూ.2,37,100/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఇ-వేలం తేదీ : 27-08-2026 సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఆస్తుల తనిఖీ తేది మరియు సమయం: తేది: 10-08-2026 నుండి 26-08-2026 వరకు ఉ॥10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

**ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు**

1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-noticesలో ఏర్పాటుచేసిన లింక్‌ను రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇయండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ M/s. PSB Alliance & M/s. Baanknet యొక్క ఇ-వేలం పోర్టల్ : https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 91 - 8291220220, Mail ID : support.baanknet@psballiance.comను సంప్రదించండి.

2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టేటటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలెను.

*గమనిక :* ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు PSB Alliance నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి మొత్తం PSB Alliance బ్యాంక్ అకౌంట్‌లో జమ అయిన సమాచారం వెబ్‌సైట్‌లో పొందుపరిచిన తరువాత మాత్రమే బిడ్డరు యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు, కావున బిడ్డర్లు చివరి నిముషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డిను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలనీ సూచించటమైనది.

*గమనిక -2 :* ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 194-1A ప్రకారం అమ్మకంలో భాగంగా అమ్మకం విలువ రూ.50,00,000/- (యాభై లక్షల రూపాయలు) మరియు అంతకంటే ఎక్కువ ఉన్నచో సదరు మొత్తముపై TDS @ 1% వర్తిస్తుంది. కావున సఫలీకృత బిడ్డరు/కొనుగోలుదారు గవర్నమెంట్ గైడ్‌లైన్స్ ధర లేదా అమ్మకం ధరలో ఏది ఎక్కువైతే దానిలో 1% TDS ను తగ్గించుకొని సదరు మొత్తమును ఆదాయపు పన్ను డిపార్ట్‌మెంట్ యొక్క ఫారం నెం.16-బి నందు జమచేయవలెను మరియు సదరు ఒరిజినల్ TDS సర్టిఫికెట్‌ను బ్యాంకు వారికి సమర్పించవలెను.(వ్యవసాయ భూమి కాకుండా కేవలం స్థిరాస్తికి మాత్రమే వర్తించును).

తేది: 28-07-2026, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, భారతీయ స్టేట్ బ్యాంక్